# నేటిధాత్రి ®

నిష్పక్షపాతం నిర్భయం నిజాయితీ (?)

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

గురువారం 12-09-2024 పేజీలు : 10

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

సంపుటి : 20 సంచిక : 139 రూ॥ 6.00





తన బస్తాలను "గణపతి రెడ్డి " బస్తాలుగా చూపించిన

ఎపిసోడ్-2

ఆ వ్యక్తి ఎవరు?

రేపటి మీ "నేటిధాత్రి" లో ఎక్స్‌క్లూజివ్‌గా

# మిల్లుల్లో మెక్కుడు...గోదాంలో బుక్కుడు..

ఎపిసోడ్ 1




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888





## సివిల్ సప్లయ్ శాఖ మిల్లర్ల చేతిలోనే




# గోదాం.... గోల్ మాల్!

## రైస్ మిల్లర్ల నయా దందా!

### ఎంత మంది మిల్లర్లకైనా గోడౌన్ ఒక్కటే. ఏటా వందల కోట్లు మాయమే.



### మంత్రికి కూడా లెక్కలు చెప్పరంతే.

### రెడ్డి గారితో చేతులు కలిపి కమిషనర్‌నే బురిడీ కొట్టిస్తారంతే.

- బియ్యం దందాలో రెడ్డిగారి కొత్తపంథా!
- తనవి కాని బస్తాలు తన ఖాతాలో!
- ఎంక్వైరీ ఆఫీసర్ల కళ్లు కప్పారా?
- అధికారుల సహకారంతో అక్రమ దందా నడిపిస్తున్నారా!
- గోడౌన్ ఒక్కటే తిరకాసంతా ఇక్కడే!
- మిల్లర్లంతా చూపించేది ఆ ఒక్కటే.
- ఏళ్ల తరబడి సాగుతున్న తంతే.
- అధికారులకు తెలిసి జరుగుతున్న దోపిడే.
- అధికారులంతా ఉత్సవ విగ్రహాలే.
- మిల్లర్లు ఇచ్చే ముడుపులకు ఆశపడేవారే!
- రహస్యాలన్నీ దాచేది అధికారులే.
- రాష్ట్రవ్యాప్తంగా ఇదే దందా!
- వరంగల్ జిల్లాలో వెలుగు చూసిన ఘటన మచ్చుకే
- ఉన్నతాధికారులను బురిడీ కొట్టించడంలో దిట్టలే.
- ఏకకాలంలో మిల్లులను తనిఖీ చేస్తే బైటపడుతుంది బాగోతం.
- వేల కోట్లు మెక్కుతూనే అన్యాయమైపోతున్నట్లు గగ్గోలు.
- 70 శాతం మిల్లులు నకిలీలే.
- 30 శాతం మిల్లులే నిజం.
- మిల్లులు లేకున్న వడ్లు ఇస్తారు.
- ఉత్తిత్తి లైసెన్సులు చూపించి దోచుకుంటారు.
- అధికారుల అండదండలతో ఏళ్ల తరబడి దోచుకుతింటున్నారు.
- జిల్లాలలో కొందరు రింగు మాస్టర్లు...అధికారులకు కోవర్టులు.
- మిల్లర్ల మేలుకోసమే అధికారులు.

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణలో రైస్ మిల్లర్లు సాగిస్తున్న అక్రమ, దళారీ దందాలు తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఇంత కాలం వెలుగులోకి రాని సరికొత్త దందా తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ సంగతిని పదేళ్లుగా గత పాలకులు పట్టించుకోలేదు. ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయలేదు. ఈ ప్రభుత్వానికి కూడా ఈ సంగతి ఇప్పటి వరకు తెలియరాలేదు. ఒక రకంగా చెప్పాలంటే మిల్లర్ల మధ్య వున్న రహస్య ఒప్పందాల నేపధ్యంతో జరుగుతున్న విషయాలు పాలకుల దృష్టికి రావడం లేదు. మిల్లింగ్ వ్యవస్థలో ఏం జరుగుతుందన్నదానిపై పాలకులు కూడా దృష్టిపెట్టడం లేదు. వారికి అవగాహన కూడా లేదు. అందుకే మిల్లర్లు ఆడింది ఆట పాడింది పాటగా మారుతోంది. మొత్తంగా మిల్లర్లు చిక్కరు, దొరకరు అన్న చందంగా తమ లోగుట్టు వ్యవహారాన్ని చక్కదిద్దుకుంటున్నారు. కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. ప్రభుత్వానికి చెందాల్సిన సొమ్మంతా మెక్కేస్తున్నారు. ప్రభుత్వాన్ని నిండా ముంచేస్తున్నారు. పెద్దఎత్తున ప్రభుత్వాదాయానికి గండి కొడుతున్నారు. మరో వైపు తాము ఇబ్బందులు పడుతున్నామని గగ్గోలు పెడుతున్నారు. అసలు తెలంగాణలో ఎక్కడా ఒక్క మిల్లు కూడా లేని వాళ్లు మిల్లర్లుగా చెలామణి అవుతున్నారు. అక్రమ దందాలు నిర్వహిస్తున్నారు. తామే అసలైన మిల్లర్లుగా పెద్దఎత్తున దోపిడీకి పాల్పడుతున్నారు. మిల్లింగ్ వ్యవస్థలో తాడు బొంగరం లేని వాళ్లు కూడా మిల్లర్ల అవతారమెత్తుతున్నారు. అంతే కాదు వారికి ఎక్కడా గోదాములు లేకపోయినా, కనిపించిన గోదాములన్నీ మావే అంటూ, ఇతర గోదాంల యజమానులతో కుమ్మక్కై అధికారుల కళ్లు గప్పుతున్నారు.

దోచుకోవడానికి అక్రమార్కులు ఎప్పటికిప్పుడు కొత్త దారులు వెతుక్కుంటారంటే ఇదేనేమో! ఎంత దోచుకున్నా, ఎంత వెనకేసుకున్నా, మిల్లింగ్ వ్యవస్థలో లెక్కలు లేనంత సంపాదన సాగిస్తున్నారు. మిల్లర్ల అవతారమెత్తి తరతరాల సంపాదనకు ఎగబడుతున్నారు. సహజంగా ఏ వ్యాపారంలోనైనా పెట్టుబడి, రాబడి, మధ్యలో లాభం గురించి చెప్పుకుంటారు. కాని మిల్లులే లేని వాళ్లక పెట్టుబడి లేకుండా లాభాల మీద లాభాలు వచ్చేలా రాబడికి మార్గం వెతుక్కుంటున్నారు. ప్రభుత్వాన్ని నిండా ముంచేస్తున్నారు. తెలంగాణలో మిల్లర్లుగా చెలామణి అవుతున్న వారిలో చాలా మందికి మిల్లులు లేదు. పైసా పెట్టుబడి లేదు. మిల్లు పేరు మీద గుంట జాగ లేదు. ఎకరాల కొద్ది స్థలాలలో గోదాములు ఏర్పాటుచేసుకోవాల్సిన అసవరం లేదు. తనకో మిల్లు వుందన్నట్లు ఓ దొంగ సర్టిఫికెట్ సంపాదిస్తే చాలు. మిల్లులు లేకపోయినా మిల్లర్లే అవుతారు. కాగితాల మీద వడ్ల లెక్కలు చూపిస్తారు. అందుకు జిల్లాల్లోని అదికారుల పూర్తి సహకారం ఇందులో ఇమిడి వుంటుంది. దాంతో లేని లెక్కలను ఉన్నట్లు చూపించేవారు కూడ అధికారులే కావడం గమనార్హం. మిల్లర్లు కాని మిల్లర్ల వెనకు అధికారులే వున్నారన్నది నమ్మలేని నిజం. తూతూ మంత్రంగా చేసే తనిఖీలు. ఎవరైనా పిర్యాధులిస్తే చేపట్టే తనిఖీలన్నీ ఉత్తుత్తి తనిఖీలే అంటే ఆశ్చర్యపోక తప్పదు. అధికారులు ఎంతో నియమబద్దంగా విధులు నిర్వర్తిన్నట్లు కలరింగ్ ఇస్తారు. మిల్లులను సందర్శించినట్లు మినిట్లు రాసేస్తారు. గోడౌన్లలో వున్న వడ్ల లెక్కలు కాగితాల మీద చూపిస్తారు. సరిగ్గా వున్నట్లు వడ్ల బస్తాల మీద రిపోర్టులిస్తారు. ఇంకేముంది భ్రబాజవానం.. భజగోవిందం...మిల్లర్ల మాయాజాలం...అదికారులకు సంతర్పణం...మిల్లుల యజమానులకు ఆదాయమే ఆదాయం..

తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి సంఘటలను అనేకం కొన్నేళ్లుగా జరుగుతున్నట్లు సమాచారం. తాజాగా ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓ రెడ్డి మిల్లర్ అవతరామెత్తాడు. ఓ సర్టిఫికెట్ సంపాదించాడు. తనవి కాని బస్తాలను మరో గోదాం యజమానితో బేరం మాట్లాడుకున్నాడు. ఆ మిల్లర్ మీద వచ్చిన పిర్యాధులో భాగంగా తనిఖీకి వచ్చిన అధికారులు ఆ గోదాంను పరిశీలించారు. బస్తాలు లెక్కించారు. ఆ గోదాం మిల్లర్ కాని మిల్లర్ రెడ్డిదిగా కాగితాల మీద రాసుకున్నారు. వడ్ల బస్తాల లెక్కలు కూడా సరిగ్గా వున్నాయంటూ లెక్కలు తేల్చారు. ఆ రెడ్డికి పూర్తిగా సహకరించారు. చేతులు దులుపేసుకున్నారు. ఇక్కడ ఎంక్వైరీ అధికారుల కళ్లు కప్పారా? లేక అదికారులకు తెలిసే ఈ తంతు జరుగుతోందా? అన్నదానిపై పెద్ద చర్చ జరుగుతోంది. అధికారుల పూర్తి సహాకారంతోనే ఈ అక్రమ దందా సాగుతోందన్నదానిపై ఎలాంటి సందేహం లేదు. అసలు వరంగల్ జిల్లా కేంద్రానికి సమీపంలో వున్న ఈ గోడౌనే మిల్లర్ల అందరికీ కల్పవృక్షమౌతోంది. అక్షయపాత్రలా మారి ధనాన్ని సంపాదించి పెడుతోంది. ఏ మిల్లర్‌పై పిర్యాధులు వచ్చినా అదికారులు ఏమీ తెలియనట్లు, ఎప్పుడూ చూడనట్లు, అక్కడికి వెళ్లనట్లు అందరు మిల్లర్లకు అదే గోదాంలో వున్న బస్తాలను లెక్కలోకి తెచ్చిపెడతారు. కాగితాల మీద అంతా ఓకే అని తేల్చేస్తారు. అసలు అదికారుల చేతిలో మిల్లర్లు వున్నారా? లేక మిల్లర్లే అదికారులను శాసిస్తున్నారా? అన్నది కూడా తేలాల్సివుంది. అసలు పౌరసరఫరాల శాఖ అదికారులు ఇప్పటి వరకు ఏ ఒక్క మిల్లర్ మీద చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అసలు మిల్లర్ల మీద ఎలాంటి పిర్యాధులు రాసిన సందర్భం కూడా లేదు. ఇన్ని తప్పులు, అక్రమ దందాలు జరుగుతున్నా అదికారులకు కనిపించడం లేదా? కనిపిస్తున్నా రక్షిస్తున్నది అదికారులే. అందుకే మిల్లుల మీద చర్యలు లేవు. అసలు మిల్లర్లే కాని వారి మీద కేసులు లేవు. కేవలం మిల్లర్లు ఇచ్చే ముడుపుల కోసమే అధికారులు ఇదంతా చేస్తున్నారన్న ఆరోపణలు అనేకం వున్నాయి. నిజానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇంతగా మోసం చేస్తున్న నకిలీ మిల్లర్లపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు వెనకేసుకొస్తున్నారు. వారిపై చర్యలకు ఎందుకు రిపోర్టు ఇవ్వడం లేదు. ఇదంతా ఇంత బహిరంగ రహస్యంగా సాగుతున్నా అదికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వుంటున్నారు?

లేని మిల్లుల పేరు మీద బిల్లులు ఇస్తూ, వారికి సహకరిస్తూ, రహస్యాలన్నీ దాస్తున్న వాళ్లే అధికారులు. అసలు ఒక మిల్లు యజమాని మరో మిల్లు యజమానికి చెందిన గోదాంలో వున్న వడ్లను చూపించి లెక్కలు రాయించుకుంటుంటే అదికారులు గుడ్డిగా ఎలా రాస్తున్నారు. వాటిని మోసం చేస్తున్న మిల్లర్ల ఖాతాలో ఎలా వేస్తున్నారు. అక్కడ వున్నది ఒక్కటే గోదాం. ఆ లెక్కలే పదే రాస్తున్నారన్న విషయం పై స్థాయి వరకు వెళ్లకుండా ఎలా జాగ్రత్తపడుతున్నారు. పై స్థాయికి కూడా ఈ తంతు అంతా తెలుసా? అన్న అనుమానం రాకమానదు. కాకపోతే ఈ దొంగ దందా పాలకుల దృష్టికి పోకుండా మాత్రం చాలా పకడ్బందీగా మేనేజ్ చేస్తున్నారన్నది మాత్రం తెలిసిపోతుంది. రాజకీయ నాయకులకు కూడా ఈ సంగతి పెద్దగా తెలియకపోవచ్చు. అందుకే వాళ్లుకూడా ఎప్పుడూ దీన్ని ప్రస్తావించిన సందర్భాలు కూడా లేవు. అంటే బోగస్ మిల్లర్లు ఎంత చాకచక్యంగా వ్యవహరిస్తున్నారో అర్ధం చేసుకోవచ్చు. తెలంగాణలో వున్న మిల్లర్ల సంఖ్య కంటే మిల్లుల సంఖ్య ఎక్కువగా వుంది. అసలు మిల్లుల సంఖ్య కన్నా మిల్లర్ల సంఖ్య ఎక్కువగా వుండాలి. ఎందుకంటే ఒక్కో మిల్లులో పార్టునర్లు వుండొచ్చు. వాళ్లంతా లెక్కలోకి తీసుకుంటే మిల్లుల సంఖ్య కంటే వారి సంఖ్య ఎక్కువగా కనిపించొచ్చు. కాని ఇక్కడ విచిత్రంగా మిల్లర్ల పేర్ల కన్నా, మిల్లుల సంఖ్య ఎక్కువగా వుంది. అంటే బోగస్ మిల్లర్ల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. అంతే కాదు అసలైన మిలర్లు 30 శాతం వుంటే, అసలు బోగస్ మిల్లర్లు 70శాతం వుందన్న విషయం వెలుగులోకి వచ్చింది. అంటే మిల్లే లేకుండా, ప్రభుత్వాదాయాన్ని ఎంత లూటీ చేస్తున్నారో ఇక్కడే అర్ధమైపోతుంది. గత పాలకులు ఎలాగూ పట్టించుకోలేదు. కనీసం ప్రజా పాలకులైనా పట్టించుకుంటే వేల కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి చేరుతుంది. ప్రభుత్వానికి గండి పడకుండా వుంటుంది. ముందుగా బోగస్ మిల్లర్లను ఏరిపారేయండి. తనది కాని గోదాంలను చూపిస్తూ మోసం చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోండి.

దోచుకోవడానికి, దాచుకోవడానికి అక్రమార్కులు ఎప్పటికప్పుడు కొత్త దారులు వెతుకుతూనే వుంటారు. ఎంత దోచుకున్నా, ఎంత వెనకేసుకున్నా తరతరాలకు సరిపడా సంపాదన ఇప్పుడే అన్నట్లు తయారౌతున్నారు. సహజంగా వ్యాపారంలో పెట్టుబడి, రాబడి, లాభం వుంటాయి. మిల్లులు, మిల్లర్ల సాగిస్తున్న వ్యాపారంలో మొత్తానికి మోసపు రాబడి వుంది. పైసా పెట్టుబడి లేదు. బస్తా కొన్నది లేదు. గుంట జాగ అవసరం లేదు. అసలు మిల్లు కూడా వుండాల్సిన అవసరం లేదు. గోడౌన్ కట్టుకోవాల్సిన పని అసలే లేదు. మిల్లున్నట్లు దొంగ సర్టిఫికేట్ సంపాదిస్తే చాలు. ఒక చోట ఒక్క గోడౌన్ వుంటే చాలు. మిల్లు లేకపోయినా మిల్లర్లే. కాగితాల మీద వడ్లు చూపిస్తారంతే..రాజుగారి ఒంటి మీద బట్టలు లేకున్నా జేజేలు కొట్టినట్లే..అధికారులు మిల్లులు సందర్శించినట్లే...గోడౌన్లు తనికీలు చేసినట్లే...వడ్ల బస్తాలు లెక్కలు తేల్చినట్లే...ఇదీ ఇప్పుడు ఉత్తుత్తి మిల్లర్ల మాయాజాలం...గోల్ మాల్ గోవిందం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# జిల్లాల అనుబంధం

12-09-2024 గురువారం

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే తూడి



**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి పట్టణంలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే తూమెగా రెడ్డి వినాయకుని పూజల పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ నాయకులు బచ్చు వెంకటేష్ కన్యక పరమేశ్వరి అమ్మవారి చిత్రపటాన్ని ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ కు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆర్టీ కొండ మహేష్ కొండ కిషోర్ బచ్చు భరత్ కల్వ భూపేష్ కుమార్ శెట్టి బలిజపల్లి రమేష్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై



**ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:**
ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామంలో ఆటో డ్రైవర్ల కు రోడ్డు భద్రత వాహనాల పత్రాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన ఎస్ఐ ఈ సందర్భంగా ఎస్సై జి అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆటోలకు సంబంధిత ధ్రువ పత్రాలు ఉండాలని ఆటోలకు బండి పత్రాలతో పాటు పాటు ఇన్సూరెన్స్ పొల్యూషన్ మొదలగు పేపర్లతో పాటు డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సు ఇన్సూరెన్స్ ఉండాలని ఆటోలకు సీరియల్ నెంబర్లు ఉండాలని అదేవిధంగా కుటుంబ సభ్యులకు కూడా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు టర్నింగ్ వద్ద వేగంగా పోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించకూడదని ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని డ్రైవర్లకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సై జి అశోక్ రెడ్డి ఏఎస్ఐ సుధాకర్, ఆటో యూనియన్ నాయకులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## సమతుల ఆహారంతో మెదడు చురుకుగా, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది

సూపర్వైజర్ జయప్రద



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని ఒడితల అంగన్వాడీ కేంద్రం మరియు వివేకానంద ప్రైవేట్ స్కూల్లో బుధవారం రోజున పోషణ మాస ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్వైజర్ జయప్రద మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగడానికి తీసుకోవలసిన సమతుల ఆహారం వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రత చదువు యొక్క ప్రాముఖ్యత బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాల గూర్చి వివరించారు సమ తుల ఆహారం భుజించకపోతే పిల్లలలో మెదడు చురుకుగా పనిచేయకపోవడం వ్యాధి నిరోధక శక్తి తగ్గడం నాడీ వ్యవస్థ పని చేయకపోవడం అధిక బరువు పెరగడం ఊబకాయం కండరాలుఎముకలు దృఢంగా లేకపోవడం తొందరగా అలసిపోవడం దేనిపైన శ్రద్ధ లేకపోవడం తొందరగా కోపానికిగురిఅవ్వడం మానసిక ప్రశాంతతను కోల్పోయి అన్ని రంగాలలో వెనకడుగు వేయడం ఎన్నో నష్టాలు జరుగుతున్నాయని అందుకని 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాలబాలికలు తప్పనిసరి ప్రతిరోజు తినే భోజనంలో చిరుధాన్యాలు ఆకుకూరలు పప్పు ధాన్యాలు పాలు పండ్లతో భోజనం చేసినట్లయితే పోషకాహార లోపాన్ని రక్తహీనతను తగ్గించవచ్చని ముందు ముందు అనుకున్న లక్ష్యం చేరుకుంటారని వివరించనైనది ఆరోగ్య శాఖ నుండి హెచ్ ఇ ఓ సంజీవ రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరూ వ్యక్తిగత శుభ్రత ఆరోగ్య పరీక్షలు డివార్మింగ్ టాబ్లెట్లు విటమిన్ ఏ ద్రావము కనీసం ఆరు నెలలకు ఒకసారి అయినా తీసుకోవాలని వివరించారు స్కూల్ హెచ్ఎం మహేందర్ గ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ప్రైవేటుకు దీటుగా విద్య బోధన చేస్తున్నామని ఐదు సంవత్సరాలలో పుపిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు ఆరు సంవత్సరాల నుండి ప్రైమరీ స్కూల్ కుపంపించాలని వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో వివేకానంద ప్రిన్సిపాల్ సతీష్ హెచ్ఎం మహేందర్ గారు సంజీవరెడ్డి , అంగన్వాడీ టీచర్స్ లక్ష్మీ ఉమాదేవి మంగ ఆయా భద్రమ్మ తల్లులు పిల్లలు హాజరైనారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీత దల్లి రమాదేవిని అభినందించిన ఎమ్మెల్యే



**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాచలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు గ్రహీత దల్లి రమాదేవిని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండి నవాబ్, ఉప్పాడ ప్రసాద్ రెడ్డి, యడమటికంటి రోషి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల ది లైట్ మోటర్ డ్రైవర్ అసోసియేషన్ ఎన్నికలు



**చేర్యాల, నేటిధాత్రి :**
చేర్యాల లైట్ మోటార్ డ్రైవర్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు అందరూ కలిసి ఏకగ్రీవంగా గౌరవ అధ్యక్షులుగా ఆడెపు మహేష్ అధ్యక్షులుగా పచ్చి మడ్ల మహేందర్ గౌడ్ ఉపాధ్యక్షులుగా సాతెల్లి దేవయ్య మాచర్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా యాట కనకయ్య గౌరవ సలహాదారుడిగా పాక బాలయ్య కోశాధికారిగా పసుల సంతు సహాయ కార్యదర్శిలుగా ఎండి మాలిక్ పాక శ్రీనివాస్ సలహా సభ్యులుగా ఎండి భాష్మీ మియా కర్నె కర్ణాకర్ శివ శ్రీరామ్ రమేష్ ముస్తాల మహేందర్ భాస్కర్ సుజ్జు రాచకొండ శ్రీనివాస్ తాటిపాముల పరుశరాములు చీర్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు దానం చేసే స్థాయికి ఎదగాలి

మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ



**నర్సంపేట, నేటిధాత్రి :**
అన్ని దానాలలోకెల్లా అన్నదానమే గొప్పదని పెద్దలు చెప్పిన మాట తీరుగా ముదిరాజ్‌లు యాచించే స్థాయి నుండి దానంచేసే స్థాయికి ఎదగాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు.నర్సంపేట పట్టణం సర్వాపురంకు చెందిన జెట్టి మొగిలి ముదిరాజ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ సందర్భంగా మెపా నర్సంపేట డివిజన్ కార్యవర్గ సభ్యులు బాధిత కుటుంబానికి 50 కేజీ ల బియ్యం మృతుడి భార్య అనూష కు అందించారు.అనంతరం రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్ మాట్లాడుతూ మృతుని పిల్లలు అక్షిత, భవ్యశ్రీల విద్యా అవసరాలకి స్థానిక విద్యావేత్త కేవీఎస్ఆర్ ఎల్లవేళలా సహకారం అందిస్తామని ముందుకు రావడం సంతోషమని అందుకు ఆయన సేవలను కొనియాడారు.ముందుగా మొగిలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్,జిల్లా నాయకులు దోని చేరాలు, రాష్ట్ర నాయకులు సింగారపు రామకృష్ణ ముదిరాజ్ నీరటి రాజు ముదిరాజ్,సందీప్ ముదిరాజ్,సతీష్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆదర్శవాణి విద్యార్థులు



**నర్సంపేట, నేటిధాత్రి :**
ఈ నెల 10వ తేదీన జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో దుగ్గొండి మండల కేంద్రంలో గల శ్రీ ఆదర్శవాణి హై స్కూల్ కు చెందిన విద్యార్థులు పలు ఈవెంట్లలో గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడిల్స్, బ్రౌన్సు మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన క్రీడాకారులు 60 మీటర్స్ రన్ లో ఏ.సాయి తేజ అండర్ 14 లో గోల్డ్ మెడల్ ,పి.శివ అండర్ 8 ఇయర్స్ బ్రాడ్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే జావలిన్ త్రో పోటీల్లో పి.సుసన్న సిల్వర్ మెడల్,100 మీటర్ల పరుగు పందెంలో టీ.బ్రాను ప్రసాద్ బ్రౌన్జ్ మెడల్ , 60 మీటర్స్ పరుగు పందెంలో సాయి చరణ్ బ్రాంచ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో శ్రీ అదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగన బోయిన రవి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని క్రీడలు ఆడడం వలన మానసిక ఉల్లాసం ఉత్సాహం శారీర దృఢత్వం కలిగి ఉంటారని పేర్కొన్నారు. చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని క్రీడల వలన కూడా గ్రూప్ -1,గ్రూప్-2 ఉద్యోగాలలో అవకాశాలు ఉంటాయని ఎందుకు ఉదాహరణ ఇటీవల కాలంలో దీప్తి జివాంజి ని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పేరుపొందిన క్రీడాకారులు దీప్తి జివాంజి ని గ్రామం మారుమూల గ్రామమేనని ఆ గ్రామంలో నుండి జాతీయ స్థాయి అంతర్జాతీయ స్థాయి ఒలంపిక్ లో తీసుకొచ్చిన ఘనత ఉందని ఇలాంటి వాటిని కూడా సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ రవి విద్యార్థులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి, ప్రిన్సిపాల్ మణికంఠ రవి,పిఈటిలు అంజాద్ పాషా, మహేందర్, సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్‌ని కలిసిన భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు



**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి, 21 సంవత్సరాలు, అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 8 వరకు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భారతదేశానికి బంగారు పతకం సాధించడం జరిగింది. వచ్చే అక్టోబర్ నెల 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ తరుపున భారత దేశానికి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ పోటీలకు రానుపోను మరియు వీసా ఖర్చుల కు గాను, రెండు లక్షల రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసి ఉంది.ఇటీవల జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనుటకు రెండు లక్షల 50వేల రూపాయలు అవసరమవగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు ఎన్నో వ్యయ ప్రయాసాలు పడి అతనికి సమకూర్చి పంపించడం జరిగింది. ఈసారి సౌత్ ఆఫ్రికాలో జరిగే పోటీల కోసం అవసరమయ్యే రెండు లక్షల రూపాయలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనా రెడ్డిని కలిసి అభ్యర్థించి నివేదించటం జరిగింది.నీకూ తప్పకుండా ఆర్థిక సాయం చేస్తాము, నువ్వు మాత్రం సౌతాఫ్రికా లో జరగబోయే కామన్ వెల్త్ పవర్ లిఫ్టింగ్‌లో తెలంగాణకు గోల్డ్ మెడల్ తీసుకుని రావాలని శివసేనా రెడ్డి మోడెం వంశీని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి కృష్ణాజి (నేషనల్ పవర్ లిఫ్టర్) మోడెం వంశీ( ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం

మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, నేటిధాత్రి :**
ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ డివిజన్ లోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ దెగ్గర శంకర్ అగర్వాల్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. న్యూ భారత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యం లో సీడి వెంకట్ అధ్వర్యంలో ఓల్డ్ భారత్ నగర్ లో గాజుల గౌరేష్ ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, మరియు లింగంపల్లి రామకృష్ణ ,సల్ల ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఎస్సై జి .నరేందర్ రెడ్డి



**గంగాధర, నేటిధాత్రి :**
రాబోవు గణేష్ నిమజ్జనాలను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా గంగాధర మండల పరిదిలో గల అన్ని గ్రామాల గణేష్ మండల నిర్వహికులకు, అర్గానైజర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ మండపాలను భారీగా వేయకుండా చూసుకోవాలని, నిమర్జనం సందర్భంగా వినాయకులను వాహనాలలో తీసుకొని వచ్చేటప్పుడు ఆరోడ్డు వెంట కలిగి ఉన్నటువంటి కరెంటు వైర్ల దృశ్య అతిభారీ వినాయకులు తీసుకురవొద్దని, వాటివల్ల రాకపోకలు, కరెంటుకు అంతరాయం కలిగించవద్దని, వాటివల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని, అదే విదంగా గ్రామపంచాయతి రోడ్ల పైన ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగే విదంగా గణేష్ మండపాలను నిర్మించవద్దని, సరైన జాగ్రతలు తీసుకుంటూ సరైన స్థలంలో నిమజ్జనం చెయ్యాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించిన, సూచనలు పాటించక పోయిన చట్ట ప్రకారం వారి పైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, గణేష్ మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం



**రామడుగు, నేటిధాత్రి :**
కరీంనగర్ జిల్లా రామడుగు పోలీస్ స్టేషన్‌లో వినాయక మండపాల నిర్వాహకులతో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై వి.శేఖర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి గొడవలు లేకుండా రాత్రి తోమ్మిది గంటలలోపు నిమజ్జనాలు పూర్తి చేసుకోవాలని, డీజేలను వాడవద్దని, మంటపాల వద్ద విద్యుత్తు వైర్లను ముట్టుకోకుండా పలు జాగ్రత్తలను పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్సై శేఖర్, పోలీస్ సిబ్బంది మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయు మండల ప్రధాన కార్యదర్శిగా గుంటుక శ్రీనివాస్ నియామకం



**తొర్రూరు (డివిజన్), నేటిధాత్రి :**
ఎస్టీయూ తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శిగా గుంటుక శ్రీనివాస్ ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరా చారి తెలిపారు, మంగళవారం హరిపిరాల హైస్కూల్లో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా ఖాళీ అయిన మండల ప్రధాన కార్యదర్శి పదవి స్థానంలో తొర్రూరు మండలంలోని హరిపిరాల ఎంపీపీ ఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న గుంటక శ్రీనివాస్ ను నియమించినట్లు తెలిపారు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఎస్టియు అలుపెరుగని పోరాటాలు చేస్తుందని గుర్తు చేశారు, ఈ సందర్భంగా నూతన మండల ప్రధాన కార్యదర్శి గుంటుక శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు,

## భూపాలపల్లి మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేస్తా

కుందూరుపల్లి, భాస్కరగడ్డలో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కుందూరుపల్లి, భాస్కరగడ్డ లో టీయూఎఫ్ఐడీసీ నిధుల నుండి రూ.1 కోటి రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. పట్టణ వాసుల దాహార్తి తీర్చేందుకు ఇటీవల అమృత్ పథకం 2.0 ద్వారా రూ.18.99 కోట్లతో ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకుల నిర్మాణం ఇదివరకే చేపట్టినట్లు తెలిపారు. రోజురోజుకు పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో, భవిష్యత్తులో పట్టణ వాసులకు త్రాగునీటి కష్టాలను తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ రెండు చోట్ల సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులను సంబంధిత గుత్తేదారు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి మున్సిపల్ చైర్మన్ వెంకరాణి సిద్దు మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సునీల్ ఏఈ రోజా రాణి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ వార్డ్ కౌన్సిలర్ బానోతు రజిత జిమ్ములాల్ దాట్ల శ్రీనివాస్ ముంజల రవీందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య అంబాల శ్రీనివాస్ పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామలలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ పనులు జరిపించాలి

➤ గ్రామాల ఆరోగ్య బాధ్యతలు పంచాయతీ కార్యదర్శిలదే
➤ పరకాల ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు



**పరకాల, నేటిధాత్రి :**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామాలలో పిచ్చి మొక్కలు పెరిగి చేత్త చెదారం పేరుకు పోయినందున పంచాయతీ కార్యదర్శులు తమ విధులకు సరైన సమయానికి హాజరై ప్రతి రోజూ తమ గ్రామాల్లో పర్యటించి ఎప్పటికప్పుడు పారిశుధ్యం పనులు చేయించాలని,గ్రామాలలో లోతట్టు ప్రాంతాలలోమరియు మురికి కాలువల్లో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఏదైనా గ్రామంనుండి పారిశుద్ధ పనులు సరిగా నిర్వర్తించడం లేదని దరఖాస్తు వస్తే ఆ గ్రామపంచాయతీ సిబ్బంది పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈనెల 12న ఎమ్మెల్యే సమీక్షా సమావేశం ఎజండా ప్రకారం పంచాయతీ ప్రత్యేక అధికారులతో చర్చించి పూర్తి వివరాలతో హాజరు కావాలని సూచించారు.

## గచ్చిబౌలిలో రేవ్ పార్టీలో 18 మంది అరెస్ట్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన రేవ్ పార్టీని మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు భగ్నం చేశారు. 18 మంది యువతీయువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ 18 మందిలో ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్, సినీ రంగానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఆరుగురు యువతులు ఉన్నట్లు తెలుస్తోంది.
నిందితుల నుంచి గంజాయి ప్యాకెట్లు, ఈ-సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బర్త్ డే పార్టీ సందర్భంగా రేవ్ పార్టీ నిర్వహించినట్లు సమాచారం. ముగ్గురు డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
12-09-2024 గురువారం



# 16న పరకాలలో మెగా రక్తదాన శిబిరం

**యువత ముందుకురావాలి-ఎస్.కే ముస్తఫా**



**పరకాల, నేటిధాత్రి :**
దైవ ప్రవక్త మహమ్మద్ సల్లలాహు అలైహి వ సల్లం పుట్టినరోజు సందర్భంగా మిలాద్ ఉన్ నబి 16సెప్టెంబర్ సోమవారం రోజున ప్రభుత్వ దవాఖాన నందు సి హెచ్ సి బ్లడ్ బ్యాంకు పరకాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్.కే ముస్తఫా తెలిపారు.కావున సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.రక్తదానం చేయాల కునేవారు 8639865411 నెంబర్ కి సంప్రదించాలని తెలిపారు.

# 1వ వార్డులో పిచ్చికుక్కల స్వైరవిహారం



- పట్టించుకోని మున్సిపల్ అధికారులు.
- భయాందోళనలో వార్డు ప్రజలు.
- 1 వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం





**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయని ఆ వార్డు దేవోజు తిరుమల సదానందం ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిచ్చి కుక్కలు వలన తల్లిదండ్రులు వారి పిల్లలను బయటికి పంపాలంటే భయాందోళనకు గురవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం వార్డులోని ప్రజలు పిచ్చికుక్కల వలన ప్రాణాలను అరచేతి లో పెట్టుకొని జీవించాల్సిన పరిస్థితి నెలకొన్నది పేర్కొన్నారు.వార్డులో పిచ్చికుక్కలు మరియు పందులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నా రని అన్నారు.గత మూడు నెలల క్రితమే కుక్కలను పట్టడం జరిగిందని మున్సిపాలిటి బిల్లులో 5 లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకో వడం జరిగిందని అధికారులు తెలుపుతున్నా నని ఆరోపించారు.ఇప్పటి వరకు తమ 1వ వార్డులో మాత్రం ఒక పిచ్చికుక్కని పట్టుకున్న దాఖలాలు మాత్రం లేవని పేర్కొన్నారు. పిచ్చికుక్కలు,పందుల బెడద నుండి కాపాడాలంటూ స్థానిక ప్రజలు మొరపెట్టుకుంటున్నారని తెలిపారు.
ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కళ్ళు తెరిచి వార్డులో ఉన్న సమస్యల పట్ల దృష్టిస్తారించాలని వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కోరారు.

# గంజాయి అమ్ముతున్న మహిళ అరెస్ట్

- వరంగల్ మండిబజార్లో గంజాయి స్వాధీనం చేసుకున్న ఇంతేజార్గంజ్ పోలీసులు
- గంజాయి అమ్మిన, అక్రమ రవాణా చేసిన,గంజాయి తాగిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తాం...
- ఇంతేజార్గంజ్ సీఐ మచ్చ శివ కుమార్.



**వరంగల్ తూర్పు, నేటిధాత్రి :**
వరంగల్ మండిబజార్లో గంజాయి స్వాధీనం చేసుకున్న ఇంతేజార్గంజ్ పోలీసులు. వివరాల్లోకి వెళితే కాజీపేట మండలం, శాయంపేటకు చెందిన షేక్ రషీదా బేగం (38) అనే మహిళ, తన ఇంట్లో గొడవల వల్ల మానసికంగా చాలా కృంగిపోయి, దాంతో ఎలాగైనా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచన తోటి, బల్లర్షా నుండి గంజాయిని తీసుకొని వచ్చి అమ్మితే, ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని తెలుసుకొని, అప్పుల బాధను భరించలేక ఏంచేయాలో తోచక, నిందితురాలు గత పదిహేను రోజుల క్రితం బల్లార్షా వెళ్లి అక్కడ ఖలీమ్ అనే వ్యక్తి దగ్గర సుమారు అర కిలో గంజాయి 3000రూపాయలతో కొని తీసుకుని వచ్చి, వరంగల్ మండిబజార్ ఏరియాలలో చిన్న చిన్న ప్యాకెట్లను చేస్తూ, అక్కడ మసీద్ వద్ద గంజాయి తాగే వ్యక్తులకి అమ్ముతూ డబ్బులు సంపాదిస్తుండేది. అదే క్రమంలో బుధవారం రోజున అట్టి గంజాయిని, చిన్నగా ప్యాకెట్లు తయారుచేసి అమ్ముదామని, ఒక సంచిలో సుమారు ఒక పావు కిలో గంజాయి పెట్టుకొని, వరంగల్ మండిబజార్ ఏరియా దగ్గరలోని, మద్రాసి మసీద్ దగ్గర నిలబడి ఉండగా, అంతలోనే పెట్రోలింగ్ పోలీసువారు రాగా, పోలీసులను చూసి భయపడి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా నిందితురాలిని పోలీసులు పట్టుకున్నారని ఇంతేజార్గంజ్ సిఐ మచ్చ శివకుమార్ మీడియాకు తెలిపారు. నిందితురాలి నుండి 6250 రూపాయల విలువ చేసే 250గ్రాముల గంజాయి, తన వద్ద గంజాయ్ అమ్మిన డబ్బులు 3050రూపాయలను పోలీసులు సీజ్ చేయడం జరిగింది అని సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఇంతేజార్గంజ్ సిఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి అమ్మిన, అక్రమ రవాణా చేసిన, దగ్గర ఉంచుకుని గంజాయి తాగిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఆర్ఎంపీ, పీఎంపీలపై వైద్యాధికారుల దాడులు ఆపాలి

- ఎన్నారై, యూత్ ఫర్ స్వచ్ఛ్ దుగ్గొండి వ్యవస్థాపక అధ్యక్షులు శానబోయిన రాజ్ కుమార్
- గ్రామాల ప్రజలకు చెదోడు వాదోడుగా గ్రామీణ వైద్యులు.



**నర్సంపేట, నేటిధాత్రి :**
గ్రామాల్లో పేద ప్రజలకు ఆసరగా ఉంటూ ప్రథమ చికిత్సా సేవలు అందిస్తున్న ఆర్ఎంపి,పీఎంపీలపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ అధికారులు, వైద్యాధికారులు చేస్తున్న దాడులు ఆపాలని ఎన్నారై ఫోరం యుకె అధికార ప్రతినిధి,యూత్ ఫర్ స్వచ్ఛ్ దుగ్గొండి వ్యవస్థాపక అధ్యక్షులు శానబోయిన రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికీ ఎలాంటి ఆరోగ్యపరమైన సమస్య వచ్చిన ప్రజలకు చేదోడు వాదోడుగా వుంటూ వారికీ కావాల్సిన ప్రథమ చికిత్సను అందిస్తుంటారని రాజ్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం పొదపరిచి ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు.గ్రామీణ ప్రాంతంలో వైద్యసేవలకు అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటికైనా పేద ప్రజలకు ప్రథమ చికిత్సా అందించే గ్రామీణ ప్రాంత వైద్యులైన ఆర్ఎంపి,పీఎంపీలపై అధికారుల దాడులు తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ, ప్రజలకు ప్రథమ చికిత్స అందుబాటులో ఉండే విదంగా చర్యలు తీసుకోవాలని రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని విన్నవించారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా , తక్షణ ప్రథమ చికిత్స అందుబాటులో ఉండే విదంగా గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తున్న అర్హులైన ఆర్ఎంపి,పీఎంపీలపై లను గుర్తుంచి వారికీ తగిన శిక్షణ ఇచ్చి ప్రభుత్వ పరంగా వారిని సర్టిపై చేసి ప్రజలకు సేవ చేసే విదంగా చర్యలు తీసుకోవాలని, అలాగే వారి డిమాండ్ లను పరిగణించి న్యాయం చేయాలని రాజ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఇల్లు కూలిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మాలోతు లింగునాయక్**



**శాయంపేట, నేటిధాత్రి :**
హనుమకొండ జిల్లాశాయంపేట మండలం సూర్య నాయక్ తండా గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జరుపుల బాలు ఇల్లు కూలి పోవడంతొ ఎక్కడ తలదాచుకోవాలో దీనస్థితిలోనున్న కుటుంబాన్ని చూసి చలించిపోయిన మాలొతు లింగునాయక్ తనవంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మాలోతు లింగునాయక్ మాట్లాడుతూ ఇలాంటి పరిస్థితి ఏ కుటుంబానికి రాకూడదు తన ఇంట్లో నిత్యవసర సరుకులు మరియు దుస్తులు, బియ్యం అంతాపాడైపోయింది. ఎక్కడ తల దాచుకోవాలని కూడా తెలియని పరిస్థితి వారిది, రోజు ఇద్దరు భార్య భర్తలు కూలీ చేసి కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ పెద కుటుంబానికి ప్రకృతి ఇలా ఇంటిని కూల్చడం పై తన బాధను తెలియపర్చారు. మండల అధికారులు మరియు జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎం ఎల్ ఏని స్వయముగా వెళ్లి వారికి సహాయం చేయమని కొరతనని తెలియపర్చారు.ఈ కార్యక్రమములో మాలోతు భాష,బలరాజ్, మాలోతూ చరణ్. శోభన్ గణేష్,రాజు, సరోజన ,రాకేష్,జరుపుల సునీల్, అనిల్,జీవన్, రాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# 11 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**శాయంపేట, నేటిధాత్రి :**
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కేంద్రంలో పోలీసులు ఉదయం పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు గట్లకానీపర్తి శివారులో ఒక టాటా ఏసీ ట్రాలీ వాహనంలో రేషన్ బియ్యం ఎగుమతికి సిద్ధంగా ఉందని నమ్మదగిన సమాచారం మేరకు వెంటనే సిబ్బందితో అక్కడికి వెళ్ళగా ఒక టాటా ఏసీ వాహనం బియ్యం లోడుతో ఉన్నది. మా రాకను గమనించిన ఒక వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించగా అతన్ని పట్టుకొని విచారించగా ఎండి తాజుద్దీన్ వెల్లంపల్లి గ్రామం పరకాల మండలం అని అన్నారు.వివిధ గ్రామాలలో ప్రజల వద్ద నుంచి రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుక్కొని ఎక్కువ ధరకు అమ్మాలని ఉద్దేశంతో వెంకటేశ్వర బెన్ని రైస్ మిల్ వద్దకు రావడం జరిగిందనీ అని అన్నారు.వెంటనే పంచనామా జరిపి నేరస్తుని ట్రాలీని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

**13 మంది అరెస్ట్**

**శామీర్‌పేట, నేటిధాత్రి :** పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. 13 మందితో పాటు రూ.4 లక్షల 30 వేల నగదు, సెల్‌ఫోన్లు, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్, జీడిమెట్ల ప్రాంతానికి చెందిన 13 మంది వినాయక నిమజ్జనాల కోసం శామీర్‌పేట చెరువు వద్దకు వచ్చారు. నిమజ్జనం పూర్తి చేసుకున్న తర్వాత వీరిలో ఒకరి జన్మదిన వేడుకల్లో భాగంగా మూడుచింతలపల్లి మండలం ఉషార్‌పల్లి గ్రామ పరిధిలో ఒక ఫామ్ హౌస్‌ను తీసుకున్నారు. జన్మదిన వేడుకలు పేరుతో పేకాట ఆడుతు న్నారనే పక్కా సమాచారంతో ఎస్‌వోటీ, శామీర్‌పేట పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 13 మందితో పాటు రూ.4 లక్షల 30 వేలు, 13 సెల్ ఫోన్లు, 4 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పీసీసీ అధ్యక్షులుగా మహేశ్వర్ గౌడ్ ఎంపికపై మోకుదెబ్బ హర్షం వ్యక్తం



**నర్సంపేట, నేటిధాత్రి :**
తెలంగాణ పీసీసీ అధ్యక్షులుగా బొమ్మ మహేశ్వర్ గౌడ్ ను ఎంపిక చేయడం హర్షనీయమని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.నర్సంపేట పట్టణం మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం పట్టణ కమిటీ అధ్యక్షులు గండి గిరి గౌడ్ అధ్యక్షతన బుదవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆయన సేవలను ఏఐసీసీ గుర్తించి పార్టీలో అత్యున్నతమైన పీసీసీ అధ్యక్షులుగా మహేశ్వర్ గౌడ్ ను నియమించడం జరిగిందన్నారు. విద్యార్థి స్థాయి నుండి ఒక సైనికుని వలె నిబద్ధత గల కార్యకర్తగా చేసిన సేవలను గుర్తించి పదవి కట్టబెట్టడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.గౌడ సామాజిక వర్గాన్ని గుర్తించి మహేశ్వర్ గౌడ్ పీసీసీ అధ్యక్షులుగా నియమించిన ఏఐసీసీ అధ్యక్షులు కార్గే, సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మోకుదెబ్బ పక్షాన కృతజ్ఞతలు తెలుపున్నట్లు రమేష్ గౌడ్ తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ సామాజిక వర్గానికి అన్ని పార్టీలు జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించాలని, ఎన్నికల మేనిపెస్టో లో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు నామకరణం చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్,మాజీ ఎంపీపీ బూర్గు రవీందర్ గౌడ్,మాజీ ఎంపిటీసీ కట్ల సుధాకర్ గౌడ్,నాలం విజయ్ కుమార్ గౌడ్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ మేరుగు శ్రీనివాస్ గౌడ్,బోడిగే వినయ్ గౌడ్, వేముల రవి గౌడ్,బుర్ర ఆనందంగౌడ్, కక్కెర్ల కుమార్ గౌడ్,బత్తిని సాంబయ్య గౌడ్,దుపాటి మల్లయ్యగౌడ్,కట్ల కనుకయ్యగౌడ్,బూడిద రవీందర్ గౌడ్, తాళ్లపెల్లి అశోక్ గౌడ్,బత్తిని అశోక్ గౌడ్, దుపాటి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడు సోమయ్యకు ఘన సన్మానం




**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో పనిచేస్తున్న వాణిజ్యశాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ ఎం.సోమయ్యకు ఇటీవల రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు లభించింది.ఈ సందర్భంగా ఆయనకు కళాశాలలో ఘన సన్మానం జరిగింది. అనంతరం సన్మాన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లం నవీన్ మాట్లాడుతూ వాణిజ్య శాస్త్ర సహాయ ఆచార్యులుగా గత 14 సంవత్సరాల నుండి డాక్టర్ ఎం.సోమయ్య విద్యార్థులకు ఎనలేని సేవలనందించారని ఆయన 4 పుస్తకాలు రాయడమే కాకుండా 20కి పైగా జాతీయ సెమినార్లలో పత్రసమర్పణ చేశారని పేర్కొన్నారు.అలాగే 10కి పైగా జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో పరిశోధనా వ్యాసాలు రాశారని, విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థంకావడానికి డిజిటల్ పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బోధించారని తెలుపుతూ అభినందనలు తెలియచేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భైరి సత్యనారాయణ,అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.కమలాకర్, ఎమ్.ఎమ్.కె.రహీముద్దీన్, డాక్టర్.రాంబాబు, డాక్టర్.భద్రు భూక్యా, డాక్టర్.జె.రాజీరు, ఎస్.రజిత, ఆర్.రుద్రాణి, డాక్టర్.డి.సంధ్య, డాక్టర్.బి.గాయత్రి, ఆర్.గణేష్, డాక్టర్.వి.పూర్ణచందర్, బి.వీరన్న, నిజాము, బి.రమేష్, బి.గ్లోరి, ఆర్.మాధవి, జి.అనిత, కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పరకాలకు చేరుకున్న రాష్ట్ర భజరంగ్ కన్వీనర్ శివరాములు




**పరకాల, నేటిధాత్రి :**
ఉమ్మడి వరంగల్ జిల్లాలలో పర్యటనలో భాగంగా పరకాలకు తెలంగాణ రాష్ట్ర భజరంగ్ కన్వీనర్ శివరాములు,ఉమ్మడి వరంగల్ జిల్లా విహెచ్పి కార్యదర్శి చందర్ బాబులు పట్టణంలోని వివిఆర్ కంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన వినాయకుని దర్శించుకొని పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు దేశ, ప్రపంచ వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరు చక్కగా భక్తి శ్రద్ధలతో పూజించడం జరుగుతుంది.ప్రజలందరూ కుల,మత,వర్గ భేదం లేకుండ, ఆధ్యాత్మికంగా కలిసి ఉ సంఘటితంగా ఉండాలని మనమందరం దేశంకోసం ధర్మంకోసం పని చేస్తూ సంస్కృతులను కాపాడుకోవాలని అన్నారు. రాబోయే రోజులలో హిందూ సమాజం ఏ కోకృతం కావాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో కందుకూరి గరిప్రసాద్,దాన్ని సునిల్ మహేష్, రమేష్,అఖిల్,హరి అయ్యగారు తదితరులు పాల్గొన్నారు.

# నేత కార్మికుల అభివృద్ధికి పెద్దపీట వేయాలి

**అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యంరాజగోపాల్..**



**కమలాపూర్ (హనుమకొండ), నేటిధాత్రి:**
రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికుల సంక్షేమానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని, రాబోయే రోజుల్లో ప్రభుత్వం నేత కార్మికుల అభివృద్ధి కోసం పెద్దపీట వేయాలని అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల నేత కార్మికుల రుణమాఫీ, నేత కార్మికుల త్రిఫ్ట్ సహాయ చెక్కుల పంపిణీ, హ్యాండ్లూమ్ టెక్నాలజీ క్యాంపస్ కు శ్రీకారం చుట్టిన శుభ సందర్భంగా అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమలాపూర్ మండల కేంద్రంలోని చేనేత ప్యాకేజీ యూనిట్ ఆవరణలో బుధవారం చేనేత కార్మికులు సంబరాలు చేపట్టారు. అందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కార్మికులు జై మార్కండేయ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వాలు పద్మశాలి కులస్తులను, చేనేత రంగాన్ని చిన్న చూపు చూసి ఇన్నేళ్లు పట్టించుకోలేదని, రేవంత్ రెడ్డి సర్కార్ పద్మశాలీల అభ్యున్నతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను కళాకారులుగా గుర్తించి ప్రత్యేక నిధులతో పింఛన్ మంజూరు చేయాలని, మరిన్ని సంక్షేమ పథకాలతో చేనేత రంగాన్ని ఆదుకోవాలని అన్నారు. కార్మికులు అతి తక్కువ కూలికి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని, చాలీచాలని డబ్బులతో కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని కార్మికుల పక్షపాతిగా ప్రభుత్వం ఆలోచన చేసి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. అనంతరం జిల్లా కమిటీని చేనేత వస్త్రాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్, ప్రధాన కార్యదర్శి కేదాశి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పోరండ్ల రమేష్, వెంగళ వేణుగోపాల్, తుమ్మ శోభన్ బాబు, నల్ల సత్యం,ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, కోశాధికారి సంతోష్ రాజ్, వెంగళ బాలకృష్ణ, కేడిసిసి డైరెక్టర్ పోరండ్ల కృష్ణప్రసాద్,కమలాపూర్ మండల కమిటీ అధ్యక్షులు బొప్ప శివశంకర్, పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు దాసి శంకరయ్య,చేనేత సంఘం మేనేజర్ సామల దామోదర్, మెండు రమేష్,ఆడేపు విజయ, పులికంటి ప్రభాకర్, చేరాల రోహిత్, ఆడెపు శ్రీకాంత్,కోట పున్నం చందర్, గంగుల రాజేందర్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# కన్నవారిని కోల్పోయి అనాథలకు చేయూత

## ఆర్థిక సాయం అందజేసి గ్రామయువకులు



**నిజాంపేట, నేటిధాత్రి :**
కన్నవారిని కోల్పోయి అనాథాలైన ఇద్దరు ఆడపిల్లలకు దాతలు అండగా నిలుస్తున్నారు ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రానికి చెందిన చెర్వీరాల శ్రీనివాస్ ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగించేవాడు. కరోనా సమయంలో భార్యను కోల్పోయాడు. గత కొంత కాలం క్రితం అనారోగ్య సమస్యలతో శ్రీనివాస్ మృతి చెందారు. దీంతో 15 సంవత్సరాల లోపు ఇద్దరు ఆడపిల్లలు అనాథలుగా మారారు. వారికి మండల కేంద్రానికి చెందిన యువకులు చందాల రూపం లో డబ్బులు జమ చేసి 63,500 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా దాతలు ఉంటే వారికి ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిపి స్వామి, పంజా బాబు, సిద్ధిరామిరెడ్డి, వడ్ల నాగరాజు, శ్రీనివాస్ గౌడ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# హార్మోనియం కళాకారుడు మొగిలి మృతి



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి :**
మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన సీనియర్ హార్మోనియం కళాకారుడు అబ్బోజు మొగిలి (80) అనారోగ్య కారణాల వలన మంగళ వారం సాయంత్రం మృతి చెందారు. వేములపల్లి మాజి సర్పంచ్ బెల్లం కొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి, మృతుడు అబ్బోజు మొగిలి భౌతిక దేహాని కి నివాళులర్పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మృతుడు అబ్బోజు మొగిలి తన హార్మోనియం వాయిద్యం ద్వారా ఎన్నో పౌరాణిక నాటకాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రముఖ హార్మోనిస్టుగా పేరు గడించారని తెలిపారు. తెలంగాణ జిల్లాలో వేలాది కార్యక్రమాలలో పాల్గొని కళా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న అబ్బోజు మొగిలికి. ఎన్నో రాష్ట్ర స్థాయి అవార్డులు రివార్డులు రావడం వేములపల్లి గ్రామానికి గర్వకారణమని ఆయన మృతి కళా రంగానికి తీరని లోటు అని అన్నారు. తన ప్రతిభ పాటవాలతో ఎంతోమంది ప్రజలకు ఆధ్యాత్మిక కళా రంగంలో విశిష్ట సేవలు అందించిన అబ్బోజు మొగిలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

**మంచిర్యాల, నేటిధాత్రి:**
సెక్రటేరియట్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ ఆధ్వర్యంలో కలిసి తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ1179 ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సర్దుబాటు సమస్యలు విన్నవించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించింది మీకు అన్ని విధాలుగా న్యాయం చేస్తానని చెప్పారు .మరియు అలాగే పొంగులేటి శ్రీనివాసరెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు, ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో కలిసి మన సమస్యలు వారి ద్వారా విన్నవించడం జరిగింది. వారు కూడా సానుకూలంగా




స్పందించి మీకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామని చెప్పినారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మరియు గృహ నిర్మాణ శాఖ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల నాయకులు మద్దూరి రాజు యాదవ్ ,కుమారస్వామి ,సతీష్, సాగర్ మరియు ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు ,డాటా ఎంట్రీ ఆపరేటర్స్ , రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగింది.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

## పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :** గుండాల మండల కేంద్రంలో మండల రెవిన్యూ కార్యాలయంలో మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు చెందిన కళ్యాణ్ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులను లబ్ది దారులకు అందజేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజలే దేవుళ్లుగా బావిస్తూ ప్రభుత్వం అమలు చేసే ప్రతీ పథకం అర్హులయినా ప్రతీ ఒక్కరికి అందజేసే బాధ్యత నాది అని ఎలాంటి కష్టం ఒచ్చిన ఎలాంటి పథకం మీకు



అందకపోయినా అర్హులయితే అందించే బాధ్యత నేను తీసుకుంటా అని నేరుగా నన్ను కలవండి అని ప్రజలకు తెలియజేస్తూ ప్రజల కోసం ఇన్ని పథకాలను అందిస్తూ రాష్ట్రానికి అభివృద్ధిని అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాబినెట్ మంత్రులకు ధన్యవాధాలు తెలిపారు.
ఈ కార్యక్రమం లో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకో

## మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్....

**కొల్చారం, (మెదక్) నేటిధాత్రి :**
ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నుండే చీరలు, గాజుల సంస్కృతి మొదలవ్వాలి నాడు కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి నుండే చీరలు, గాజుల సంస్కృతి మొదలవ్వాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ అన్నారు. టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు గాజులు, చీరలు వేసుకోవాలన్న కౌశిక్ రెడ్డి మాటల పై బుడ్డ భాగ్యరాజ్ ఘాటుగా స్పందించారు గత అసెంబ్లీ ఎన్నికల్లో భార్యను, కూతుర్ని అడ్డుపెట్టుకొని " కౌశిక్ రెడ్డి శవ యాత్ర" రాజకీయం చేసి గెలిచిన నువ్వు ఇతర ఎమ్మెల్యేలను గురించి మాట్లాడేది లేదన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం 38 మంది ఇతర ఎమ్మెల్యేలను అంగట్లో పశువుల్లాగా కొన్నందుకు ముందు, కేటీఆర్, హరీష్ రావు కు గాజులు చీరలు పంపించాలని అన్నారు. గాజులు, చీరల సంస్కృతి హుజురాబాద్ నియోజకవర్గం నుండి ప్రారంభించాలని ప్రజలు కోరుకుంటున్నారని. అందుకు కౌశిక్ రెడ్డి సిద్ధంగా ఉండాలని బుడ్డ భాగ్యారాజ్ అన్నారు.



# దివంగత ఉర్దూ జర్నలిస్టు కుటుంభానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం

- ప్రభుత్వం ద్వారా వచ్చిన లక్ష రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందచేసిన వరంగల్ ఉర్దూ జర్నలిస్ట్ నాయకులు
- టియూడబ్లుజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు కమిటీకి కృతజ్ఞతలు తెలిపిన దివంగత జర్నలిస్ట్ యూసుఫ్ షరీఫ్ కుటుంబ సభ్యులు

**వరంగల్ తూర్పు, నేటిధాత్రి :**
వరంగల్‌లో గత మూడు దశాబ్దాలుగా ఉర్దూ జర్నలిస్టుగా సేవలందించి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన వరంగల్ చార్ బౌళి ప్రాంతానికి చెందిన సీనియర్ ఉర్దూ జర్నలిస్టు యూసుఫ్ షరీఫ్ కుటుంబ సభ్యులకు, ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం ఒక లక్ష రూపాయలు చెక్ వచ్చే విధంగా సహాయ సహకారాలు అందించిన టియూడబ్లుజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు అధ్యక్షుడు సాజిద్ పాషా, తోటి వరంగల్ ఉర్దూ జర్నలిస్టులకు యూసుఫ్ షరీఫ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా మాట్లాడుతూ మృతుడు యూసుఫ్ షరీఫ్ కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం లక్ష రూపాయలు రావడానికి సహాయపడిన టియూడబ్లుజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎ మాజిద్, జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ కి, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు తెలంగాణ అధ్యక్షులు విరహత్ అలి, వరంగల్ డిపిఆర్ఓ అయూబ్ ఆలి, రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి మధు, టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా సెక్రెటరీ ఎంఎ నయీం, కోశాధికారి ఎండి అమీర్ ఖాన్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, సెక్రెటరీ సదయ్య,



కార్యవర్గ సభ్యులు ఎండి నయీం పాష కి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. యూసుఫ్ షరీఫ్ కుటుంబం చాలా పేదరికంగా ఉన్నందువల్ల, యూసుఫ్ షరీఫ్ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉర్దూ జర్నలిస్టుల కమిటీ సహాయ పడుతుందని ప్రభుత్వం నుండి వచ్చే డబల్ బెడ్ రూమ్‌లో కూడా మేము మాట్లాడి ఇప్పించేలా పనిచేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషాతో పాటు, కోశాధికారి ఎండి. అమీర్ ఖాన్, సలహాదారులు ఇస్మాయిల్ జబి, ఉపాధ్యక్షులు ఎండి అక్రమ్, ఉపకార్యదర్శి ఎండి రియాజొద్దీన్, ఆర్గనైజర్ సెక్రెటరీ యాహియా జాబ్రీ, కార్యవర్గ సభ్యులు ఎండి బాబర్, ఎండి బషీర్, మహమ్మద్ అజాజ్, సీనియర్ జర్నలిస్టులు అక్తర్ హుస్సేన్, హుస్సేన్ పాషా, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ నయీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో ఖచ్చితమైన నికర లాభం ఉంది

## నల్లగొండ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి వి.వి.ఎస్ సాయిబాబా

**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి:**
ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు కచ్చితమైన నికర లాభం ఉందని నల్లగొండ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి వి.వి.ఎస్. సాయిబాబా, హార్టికల్చర్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.శ్రీనివాన్అన్నారు. చండూరు మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలోని రైతు వేదికలో రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పామ్ ఆయిల్ మొక్కలు వేసుకున్న రైతులకు ఒక్క ఎకరానిరూ. 4,200పెద్ద ఎత్తున సబ్సిడీ ఇస్తుందనివారు అన్నారు. ఎస్సీ, ఎస్టి రైతులకు 100శాతం, బీసీ రైతులు మరియు ఐదు ఎకరాల లోపు ఉన్న ఓసి రైతులకు 90శాతం రాయితిని ఇస్తుందన్నారు. ఓసి రైతులందరికీ80 శాతంరాయితిని ఇస్తుందని, దీనితోపాటు రైతులు మాత్రం7 శాతం జిఎస్టినీ కట్టాలని, 11 శాతం జిఎస్టిని ఉద్యాన శాఖ భరిస్తుందనివారు అన్నారు. ఆయిల్ ఫామ్ వేసుకున్న రైతులకు నాలుగు సంవత్సరాల నుండి పంట దిగుబడి ప్రారంభమై, 35 సంవత్సరాల వరకు పంట దిగుబడి వస్తుందనివారు తెలిపారు. ఒక్కసారి పామ్ ఆయిల్ పంట వేస్తే, 35 సంవత్సరాల వరకు ప్రతినెల ఆదాయం వచ్చే



ఏకైక పంట పామాయిల్ అని వారు అన్నారు. పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ బి. యాదగిరి మాట్లాడుతూ, మార్కెట్ కు ఇబ్బంది లేని పంట ఆయిల్ పామ్ ని, అతి త్వరలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని నల్లగొండ జిల్లాలో ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. రైతులకు ప్రతినెల పేమెంట్ ఇచ్చేఏకైక పంట ఆయిల్ ఫామ్, రైతు పండించిన పంటకు కొనే బాధ్యత మా కంపెనీ దేఅని ఆయన అన్నారు. మునుగోడు క్లస్టర్ హార్టికల్చర్ అధికారివిద్యాసాగర్ మాట్లాడుతూ,మునుగో డు క్లస్టర్ పరిధిలోనిమునుగోడు,చండూరు, నాంపల్లి, మర్రిగూడ, గట్టుప్పల్ మండలాలలో ఇప్పటికే202మంది రైతులు850 ఎకరాలలో సాగు చేస్తున్నారనిఆయన అన్నారు.అనంతరం నెటాపిమ్ కంపెనీ సీనియర్ ఆగ్రోనోమిస్ట్ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ,మొక్కలకు నీటి యజమాన్యం, ఎరువుల యజమాన్యం గురించి రైతులకు చక్కగా వివరించారు.రైతులందరూ ఆయిల్ ఫామ్ పంట వేయడానికి ముందుకు రావాలనివారు రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చరల్ అధికారి ఎస్. శ్రీనివాస్, నెటాపిమ్ కంపెనీ సౌత్ ఇండియా ఆగ్రోనోమిస్ట్ అధికారి ఏ.వి సుబ్బారావు, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ బి. యాదగిరి,నల్లగొండ జిల్లా ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ నర్రా రవీందర్ రెడ్డి, పతాంజలి కంపెనీ ఫీల్డ్ అసిస్టెంట్స్ యాదయ్య, మోహన్, సురేష్,స్వామి,వెంకటేష్,శ్రీనుతో పాటు120 మంది రైతులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు అధికారులు అడ్డుకట్ట వేసేనా...?

- దర్జాగా పట్టపగలే ఇసుక రవాణా..
- అధికారులు మారిన అక్రమ ఇసుక రవాణాపై చర్యలు శూన్యం.
- పోలీసులే వారికి సలహా అధికారుల?

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
తెలంగాణ పోలీస్ ప్రతిష్టను పెంచేందుకు ఓ వైపు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే.. మరోవైపు ఆ శాఖలోని కొందరు చీడపురుగులు డిపార్ట్మెంట్ పరువును బజారుకీడిస్తున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతూ జేబులు నింపుకుంటున్నారు. తాజాగా మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట, రాజాపూర్ మండలం లో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు లంచాలకు పాల్పడుతూ ఇసుక మాఫియా కు వత్తాసు పలుకుతున్నారు. వివరాల్లోకి వెళితే మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం లోని మండలాల పరివాహక ప్రాంత గ్రామాల నుండి అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుంది. కొన్ని నెలలుగా ట్రాక్టర్లలో అక్రమ ఇసుక రవాణా సాఫీగా సాగగా ఇప్పుడు ఏకంగా పగలంతా డంపు చేసి రాత్రిపూట లారీలు, భారత్ బెంజ్ లను నింపి యదేచ్ఛగా తరలించి కాసులు సొమ్ము చేసుకుంటున్నారు. గత రెండు మూడు నెలల క్రితం నుండి పలు మండలాలలో నిర్మానుష ప్రాంతంలో డంపులు చేసి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. ప్రస్తుతం చేన్నవెల్లి, కారూర్, ఖానాపూర్, ఉదండాపూర్ రిజర్వాయర్ నుండి గ్రామ శివారులో మధ్యాహ్నం పూట ట్రాక్టర్లతో డంపులు చేసి రాత్రిపూట లారీలలో ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారు. నవాబుపేట, రాజాపూర్ మండలంలోని పలు గ్రామాలలో ఇదే తంతు కొనసాగుతుంది. ప్రభుత్వ అధికారులు మారిన, అక్రమ ఇసుక రవాణా ఏమాత్రం ఆగడం లేదు. పోలీసులు,రెవెన్యూ అధికారుల అండదండలతోనే అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని వారు వాపోయారు. గత కొన్ని రోజులుగా దినపత్రికల్లో అక్రమ ఇసుక రవాణా గురించి ఎన్నో కథనాలు వచ్చిన అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణకు అడ్డుకట్ట వేయాలని వారు కోరుతున్నారు. ఇదిలా ఉండగా రాజాపూర్, నవాబుపేట మండలం లోని చెన్నవెల్లి,కారూర్ గ్రామలలో అక్రమ ఇసుక తరలిస్తున్నారని కొన్ని రోజుల క్రితం దినపత్రికల్లో వచ్చిన కథనానికి ఉన్నదా అధికారులు స్పందించలేక పోయారు. మంగళవారం రోజు ఉదయం చిన్న వెల్లి నుండి ప్రతిరోజు ఫతేపూర్ గ్రామానికి భరత్ బెంజ్ లారీలతో ఇసుకను తరలిస్తుండగా కారుకొండ గేటు దగ్గర కొంతమంది పాత్రికేయులు వారిని





ఎలాంటి పరిమిషన్ లేకుండా అక్రమ ఇసుక రవాణా ఎలా చేస్తున్నారని విచారించగా నేను చేన్న వెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ నని, నేను మీకు సమాధానం చెప్పే అవసరం లేదని,మీ అంతు చూస్తానని, త్వరలోనే మీకు తగిన గుణపాఠం చెప్తానని పాత్రికేయులను బెదిరించాడు. నేను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి నిరుద్ రెడ్డి మనిషిని నా వాట్సఅప్ డీపీ ఫోటో కూడా ఎమ్మెల్యే ఫోటో ఉంటుందని ట్రూ కాలర్ లో నా పేరు సర్చ్ చేసిన జనంపల్లి అని వస్తుందని, %ూ 06 ఖజ% 1856 గల నా బండికి ఎమ్మెల్యే స్టిక్కర్ అతికించి దర్జాగా నడుపుతానని బెదిరిస్తూ, మీలాంటి వారిని నేను ఎంతో మందిని చూశానని నన్ను ఎవడు ఏమి పీకలేరని పాత్రికేయులను కించపరుస్తూ మాట్లాడారు. ప్రతి నెల నేను జడ్చర్ల నియోజకవర్గం సీఐ నుండి కానిస్టేబుల్ వరకు నెలసరి మామూలు అందుతున్నాయని వారు మీడియాపై విరుచుకుపడ్డారు.ఏ పోలీస్ అధికారులకు మాపై ఫిర్యాదు చేసిన మాకు ముందుగానే సమాచారం అందుతుందని పాత్రికేయులను కించపరిచారు.

## చిక్కడు దొరకడు... చింతకాయల ఉమాపతి... నవాబుపేట మండలంలో ఇసుక మాఫియా డాన్...

ఈయన పేరు చెప్తేనే నవాబుపేట, రాజాపూర్ మండలాలలో ఇసుక మాఫియా డాన్ అనే వార్త వినిపిస్తుంది.పోలీసు అధికారులకు సైతం



మామూలు ఇచ్చి నాటుకోడితో విందు చేస్తాడు. గత కొన్ని రోజుల క్రిందట వాట్సాప్ గ్రూపులో పోలీసులకు విందు ఇచ్చి వారి మాటలను సైతం రికార్డు చేసి వాట్సాప్ గ్రూపులో షేర్ చేశాడు. గత కొన్ని రోజులుగా పోలీసులు మాట్లాడిన సంభాషణన్నీ వివిధ గ్రూపుల్లో ఫార్వర్డ్ చేసి చక్కర్లు కొట్టించాడు. ఇట్టి విషయంపై నవాబుపేట మండలంలోని పలు గ్రామాల ప్రజలు సైతం ఆశ్చర్యానికి గురయ్యారు.

# జాతీయ విపత్తుగా ప్రకటించాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ జిల్లా భూపాలపల్లి పట్టణంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్ లో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ మధ్య కురిసిన అకాల వర్షాల కారణంగా ప్రాణ నష్టం ఆర్థిక నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఖమ్మం,వరంగల్, భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ, ఇతర జిల్లాల్లో చెరువులకు గండ్లు పడి పంట నష్టం జరిగిందన్నారు. వందలాది ఇల్లు మునిగిపోయాయి. మహబూబాబాద్ రైల్వే ట్రాక్ దెబ్బతిని రైళ్ల రాకపోకలు బంద్ కావడం జరిగిందన్నారు. వర్షాల కారణంగా కొన్ని జిల్లాలలో మొత్తం పంటలు,ప్రాణ నష్టం జరిగినకూడా కేంద్రం ప్రభుత్వం ఇంతవరకు ఏలాంటి ఆర్థిక సహకారం చేయలేదన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాల (తుఫాను) కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వెసి కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా



ప్రకటించి పదివేల కోట్ల రూపాయలను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి సోతుకు.ప్రవీణ్,కృతరాజ్ సతీష్,నెరెల్ల జోసేఫ్, జోగేశ్,పీక రవి,కాంతారావు,తిరుపతి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుడికి ప్రత్యేక పూజలు చేసిన ముస్కు పవన్-స్వప్న దంపతులు

## శ్రీవరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**వరంగల్, నేటిధాత్రి :**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని హసన్ పర్తి మండల పరిధి వంగపహడ్ గ్రామంలో దొమ్మరి సంఘం వారి శ్రీ వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. ఎంతో కనుల పండుగగా భక్తి శ్రద్దలతో సాగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు వంగపహాడ్ గ్రామంలో విగ్రహధాత ముస్కు పవన్-స్వప్న దంపతులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ



ప్రజలతో మమేకమవుతూ భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ముస్కు ఈషి, ముస్కు వేణు, కాళిదాస్ సురేశ్, ముస్కు రాజేష్, ముస్కు చెందు, ముస్కు టింకు, దొమ్మరి సంఘం కుటుంబ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దు

- ప్రభుత్వం ఆలోచన విరమించుకోకపోతే పోరాటం తప్పదు
- రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ

**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి:**
భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీం లను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పవద్దని ప్రభుత్వమే సంక్షేమ పథకాలు కార్మికులకు అమలు చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
బుధవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నల్గొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం బైరం దయానంద అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద బీమా,సహజ మరణం,శాశ్వత పాక్షిక అంగవైకల్యం తదితర సంక్షేమ పథకాలను భీమా కంపెనీలకు అప్పజెప్పాలని ఆలోచన చేస్తుందని ఇది విరమించుకోకపోతే కార్మిక వర్గ ఆగ్రహానికి గురికా వాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రెట్టింపు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘాలు



పోరాడుతుంటే ఉన్న వెల్ఫేర్ బోర్డు నే నిర్వీర్యం చేయాలని ప్రభుత్వం చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెల్ఫేర్ బోర్డులో 5500 కోట్ల రూపాయలు నిధులు ఉన్నాయని వాటిని కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ఇష్టం వచ్చినట్లుగా దుబారా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ అనుమతి లేకుండా బోర్డు నిధులు ఖర్చు చేయరాదని నిబంధన ఉన్న పాటించడం లేదని అన్నారు. వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలవుతున్న ఈ పథకాలను బీమా కంపెనీలకు అప్పచెప్పితే బోర్డు భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని సెస్సునిధులు వసూలు చేయరని దీనివలన బీమా కంపెనీలకు అధికారులకు ఏజెంట్లకు కమిషనర్లు తప్ప కార్మికులకు ఏ రకమైన ప్రయోజనం ఉండదని అన్నారు. వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పవద్దని భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాట కార్యాచరణ చేస్తున్నామని ఇందులో భాగంగా సెప్టెంబర్ 12 నుండి 15 వరకు సంతకాల సేకరణ,16న కలెక్టరేట్ ధర్నా,19,20,21 తేదీల్లో అడ్డా పని ప్రదేశాల్లో సమావేశాలు, 23న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో నిర్మాణరంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు అద్దంకి నరసింహ,పి సత్యనారాయణ, సిఐటియు జిల్లా నాయకులు జిట్ట నగేష్, ఎస్ కె బషీర్,యూనియన్ జిల్లా నాయకులు బోల్లెద్దు సైదులు, జ్యోతి, బి వెంకటయ్య,జి వెంకన్న, సిహెచ్ సురేష్,ఎం రామకృష్ణ, హుస్సేన్, రోశయ్య, ధనమ్మ,పి అంజయ్య,శంకర్, గురువయ్య వెంకటరెడ్డి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సినిధాత్రి

## తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా ప్రతాని రామకృష్ణ గౌడ్



ఇటీవల జరిగిన తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికల్లో ప్రతాని రామకృష్ణ గౌడ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరుసగా ఆరోసారి ఆయన ఈ పదవికి ఎన్నిక కావడం విశేషం. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ 'భవిష్యత్తులో ఎన్నో మంచి కార్యక్రమాలకు ప్లాన్ చేస్తున్నాం. ఇండస్ట్రీలోని 24 విభాగాల నుంచి ఈ ఛాంబర్‌లో 16 వేల మంది సభ్యులున్నారు. సినిమా ఔట్‌డోర్ షూటింగ్‌ల సమయంలో సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు చిన్న చిత్రాలకు రాయితీ ఇచ్చే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం' అన్నారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఉపాధ్యక్షులుగా ఏ.గురురాజ్, డి.కోటేశ్వరరావు, జి.వరప్రసాద్, జనరల్ సెక్రటరీలుగా జె.వి.ఆర్.విద్యాసాగర్, కాచం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీలుగా సోమిరెడ్డి, ఎం.బిందు, కోశాధికారిగా డా?పి. ప్రకాష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా 12 మందిని ఎంపిక చేశారు. త్వరలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేస్తుందని అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## బర్త్ డే స్పెషల్..

### శర్వానంద్ 37లో సంయుక్తా మీనన్ పాత్ర ఇదే

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ . ఈ సినిమాల్లో ఒకటి Sharwa 37. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో

భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇవాళ సంయుక్తామీనన్ బర్త్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్ షేర్ చేశారు మేకర్స్. ఇందులో దియా పాత్రలో నటిస్తున్నట్టు చెబుతూ.. సంప్రదాయ నృత్య భంగిమలో ఉన్న స్టిల్‌ను అందరితో పంచుకున్నారు మేకర్స్. ఈ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. అద్భుతమైన ఫన్ రైడ్‌తో ప్రేమ, నవ్వుల కలయికను ఇదివరకెన్నడూ లేని విధంగా సెలబ్రేట్ చేసుకునేందుకు రెడీగా ఉండండి.. అంటూ ఇప్పటికే ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ షేర్ చేసిన లుక్ నెట్టింట వైరల్ అవుతోంది.

ఈ మూవీలో ఏజెంట్ ఫేం సాక్షి వైద్య మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర తెరకెక్కిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో Sharwa 36లో కూడా నటిస్తుండగా.. మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. అంటూ ఇప్పటికే రిలీజ్ చేసిన ప్రీ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.




## సికిందర్ కోసం సల్లూభాయ్‌తో యూరప్‌కు రష్మిక మందన్నా.. !

బాలీవుడ్ సినీ జనాలతోపాటు తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి 'సికందర్' . కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో సల్మాన్ ఖాన్ టైటిల్ రోల్ పోషిస్తున్నాడు. ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే.

కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ కూడా టీంలో జాయిన్ అయినట్టు వార్త కూడా అందించారు మేకర్స్. తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ బీటౌన్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం కన్నడ సోయగం సల్లూభాయ్‌తో కలిసి యూరప్ చెక్కేయనుందట. ఓ రొమాంటిక్ సాంగ్ షూట్‌లో భాగంగా యూరప్ కు వెళ్తనున్నారని ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి నేషనల్ క్రష్-సల్లూభాయ్ కాంబోను సిల్వర్ స్క్రీన్‌పై కలర్‌ఫుల్‌గా ప్రజెంట్ చేయబోతున్నాడని తాజా వార్త చెప్పకనే చెబుతోంది.

ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా తెరకెక్కిస్తున్నారు. పాపులర్ యాక్టర్ సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. మురుగదాస్ సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో సికిందర్ తెరకెక్కిస్తున్నాడని బీటౌన్ సర్కిల్ సమాచారం. సికిందర్‌లో ఓ వైపు ఎమోషన్స్‌ను హైలెట్ చేస్తూనే.. మరోవైపు హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్ ఉండబోతున్నాయని ఇప్పటికే






వచ్చిన అప్‌డేట్స్ చెబుతున్నాయి.

## భయాన్ని పరిచయం చేసే దేవర..

### ఇంట్రెస్టింగ్‌గా ట్రైలర్

'మనిషికి బతికేంత ధైర్యం చాలు.. చంపేంత ధైర్యం కాదు. కాదూ కూడదు అని మళ్లీ ఆ ధైర్యాన్ని కూడగడితే.. ఆ ధైర్యాన్ని చంపే భయాన్నవుతా..' ఈ డైలాగ్‌లోనే 'దేవర' సినిమా కథంతా ఉంది. 2 నిమిషాల 35 సెకన్లున్న ఈ థియేట్రికల్ ట్రైలర్ అదే చెప్పింది. మంగళవారం ముంబైలో ఎన్టీఆర్ 'దేవర' ట్రైలర్‌ను ఘనంగా విడుదల చేశారు. కరణ్‌జోహార్, అనిల్ తడాని వంటి బాలీవుడ్ ప్రముఖులు ఈ వేడుకకు హాజరయ్యారు. ఓ ప్రత్యేకమైన ప్రపంచం ఈ ట్రైలర్‌లో కనిపించింది. అభిమానులతో పాటు యాక్షన్ మూవీ లవర్స్ కోరుకునే అంశాలతో దర్శకుడు కొరటాల శివ ఈ ట్రైలర్‌ని తీర్చిదిద్దాడు. ప్రకాశ్‌రాజ్ వాయిస్‌ఓవర్‌తో ఈ ట్రైలర్ మొదలైంది. బైరా (సైఫ్ అలీఖాన్) తన క్రూరమైన గ్యాంగ్‌తో తీరప్రాంతంలో అకృత్యాలకు తెగబడుతుంటాడు. ప్రశాంతంగా బతుకుతున్న తీరప్రాంత ప్రజల జీవితాల్లో అలజడి సృష్టించడమే కాకుండా, ఓడలు దోచుకుంటూ, కోస్ట్ గార్డులను చంపుతూ రక్తపాతాన్ని సృష్టిస్తుంటాడు. అలాంటి కరుడుగట్టిన రక్తపిపాసులకు భయాన్ని పరిచయం చేస్తాడు 'దేవర' (ఎన్టీఆర్). ఆ గ్రామాన్ని పెను ప్రమాదం నుంచి కాపాడతాడు. ఈ ట్రైలర్‌లో తారక్ స్క్రీన్ ప్రెజన్స్, డైలాగ్ డెలివరీ, ఎలివేషన్స్ గూజ్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. ఒకడు భయస్తుడుగా, ఒకడు భయాన్ని పరిచయం చేసేవాడుగా.. తారక్ రెండు రకాలుగా ట్రైలర్‌లో కనిపిస్తున్నాడు. తారక్, జాన్వీ కెమిస్ట్రీతోపాటు యాక్షన్ సన్నివేశాలకు అనిరుధ్ ఇచ్చిన ఆర్ఆర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేలా ఉంది. ఈ నెల 27 ఈ సినిమా తొలి పార్ట్ విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి కెమెరా: రత్నవేలు, ఎడిటింగ్: శ్రీకర్ ప్రసాద్, నిర్మాతలు: మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె, సమర్పణ: నందమూరి కళ్యాణ్‌రామ్.




## 'దేవర' ఎంట్రీ సీన్ ఇదేనా

### కొరటాల ఏం ప్లాన్ చేస్తున్నాడు.?



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూ. ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'దేవర' . అప్పుడెప్పుడో అరవింద సమేత వీర రాఘవ తర్వాత తారక్ సోలోగా వస్తుండటం.. జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కొరటాల శివ తారక్ కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో తెలుగులో పాటు పాన్ ఇండియా రేంజ్‌లో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను దసరా కానుకగా సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేసింది. 'మనిషికి బతికేంత ధైర్యం చాలు.. చంపేంత ధైర్యం కాదు. కాదూ కూడదు అని మళ్లీ ఆ ధైర్యాన్ని కూడగడితే.. ఆ ధైర్యాన్ని చంపే భయాన్నవుతా..' అంటూ తారక్ చెప్పిన డైలాగ్ ఈ ట్రైలర్‌కే హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా బైరా (సైఫ్ అలీఖాన్) తారక్ (దేవర) కు మధ్య వచ్చే యాక్షన్ ఘట్టాలు నందమూరి అభిమానులకు ఫుల్ మీల్స్ అని చెప్పవచ్చు. అయితే ఈ సినిమాలో తారక్ డ్యూయల్ రోల్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఒకటి దేవర పాత్రలో నటిస్తుండగా.. రెండోది దేవర కొడుకు పాత్రలో కూడా ఎన్టీఆర్ నటిస్తున్నాడు. అయితే ట్రైలర్ చూస్తే.. దేవర ఎంట్రీ సీన్ రివీల్ చేసినట్లు తెలుస్తుంది. ఈ మూవీలో దేవర సోరచేపపై ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే దీనికి సంబంధించిన వార్తలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా దేవర సోరచేపపై సవారీ చేయడం. ఆ తర్వాత దాన్ని ఒడ్డుకు తీసుకువచ్చి పడేయడం



ట్రైలర్‌లో కనిపిస్తుంది. దీంతో అభిమానులందరూ చిన్న దేవర ఎంట్రీ సీన్ ఇదే అని కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు దేవర పాత్రకు కూడా సాలిడ్ ఎంట్రీ సీన్ ఉండబోతున్నట్లు సమాచారం. దీనిపై క్లారిటీ రావడానికి సినిమా వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.

## షారుక్ ఖాన్ పాదాలను టచ్ చేసిన రానా..

### ఎందుకో తెలుసా..?




తెలుగు ప్రేక్షకులు, పాన్ ఇండియా మూవీ లవర్స్, గ్లోబల్ ఆడియెన్స్‌కు పెద్దగా పరిచయం అక్కర్లేని యాక్టర్ రానా దగ్గుబాటి . బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్‌గా సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ఈ టాలెంటెడ్ యాక్టర్ సినిమాలతోనే బిజీగా ఉంటూనే.. మరోవైపు ఈవెంట్స్‌లో కూడా మెరుస్తుంటాడు. రానా బీటౌన్ బాద్ షా షారుక్ ఖాన్ పాదాలను టచ్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు.

ముంబైలో జరిగిన ఐఫా 2024 అవార్డ్సు లో ఈ సీన్ కనిపించింది. ఈవెంట్‌కు రానా దగ్గుబాటి, షారుక్ ఖాన్‌తోపాటు కరణ్‌జోహార్, సిద్దాంత్ చతుర్వేది, అభిషేక్ బెనర్జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా షారుక్, కరణ్ జోహార్ బాహుబలి స్టార్ రానాను స్టేజ్‌పైకి పిలిచారు. పైకి వచ్చిన రానా ముందుగా కరణ్ జోహార్, షారుక్ పాదాలను వినయపూర్వకంగా టచ్ చేశాడు. రానా ఇలా చేయడం గురించి అంతా చర్చించుకుంటుండగానే.. మేమంతా సౌతిండియన్స్. అందుకే ఇలా చేస్తామంటూ రిప్లై ఇచ్చాడు రానా. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియో నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి.

ఐఫా అవార్డ్స్ ఈవెంట్‌ను సెప్టెంబర్ 27 నుంచి 29 వరకు యూఏఈలోని అబుదాబి యస్ ఐలాండ్‌లో నిర్వహించనున్నారు. అవార్డ్స్ ఈవెంట్‌లో ఉత్తమ మలయాళం, కన్నడ, తెలుగు, తమిళం, హిందీ సినిమాలు సందడి చేయనున్నాయి.

